ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.10.2023 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. పదవ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షల్లో ఏడాదికి రెండు సార్లు హాజరు కావడం తప్పనిసరి కాదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర పధాన్ ప్రకటించారు.
2. గమ్యస్థానాలు పొడగించిన నాలుగు రైళ్లను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేపు సికింద్రాబాద్ స్టేషన్ నుండి ప్రారంభిస్తారు.
3. హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో అధునాతన సంతాన సాఫల్య కేంద్రాన్ని హోంమంత్రి మహమూద్ అలీ ఈరోజు ప్రారంభించారు.
4. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గత 5 రోజుల్లో 14వేల లీటర్ల అక్రమ మద్యం నిల్వలను స్వాధీనం చేసుకుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో నిఘాను పెంచింది.

-------------------

**PRADHAN**

పదవ తరగతి, 12వ తరగతి బోర్డు పరీక్షల్లో ఏడాదికి రెండు సార్లు హాజరు కావడం తప్పనిసరి కాదని కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్ర పధాన్ ప్రకటించారు. పరీక్షల పట్ల ఒత్తిడిని తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన చెప్పారు. బోర్డు పరీక్షలకు రెండు సార్లు హాజరు కావడం, ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ పరీక్షలకు హాజరుకావడం లాంటిదేనని ఆయన అన్నారు. ఈ రెండింటిలో ఉత్తమ ఫలితం వచ్చిన పరీక్షణ తాము ఎంపిక చేసుకునే అవకాశం పిల్లలకు కల్పిస్తున్నట్టు మంత్రి చెప్పారు. (PTI)

---------------

**TRAINS**

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి విజ్ఞప్తిపై రైల్వే శాఖ మరో నాలుగు రైళ్ళ పొడిగింపుకు ఆమోదం తెలిపింది. గమ్యస్థానం పొడగించిన ఖాజీపేట్ నుండి హడప్సర్ వెళ్ళే ఎక్స్ ప్రెస్ రైలును కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రేపు సికింద్రాబాద్ స్టేషన్ నుండి ప్రారంభిస్తారు. పొడిగించిన కర్నూల్ – జైపూర్, బోధన్ – కరీంనగర్, రాయచూర్ – నాందేడ్ ట్రేన్ లను వర్చువల్ గా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభిస్తారు.

రాష్ట్రం నుంచి నడిచే మూడు ఎక్స్ ప్రెస్ లు, ఒక ప్యాసింజర్ రైలు గమ్యస్థానాలను రేపటి నుంచి పొడిగిస్తున్నారు. జైపూర్ – కాచిగూడ నుంచి నడిచే జైపూర్ వీక్లీ ఎక్స్ ప్రెస్ ను కర్నూల్ వరకు పొడిగించారు. హడప్సర్ – హైదరాబాద్ ఎక్స్ ప్రెస్ ను ఖాజీపేట్ వరకు పొడగించారు. నాందేడ్ – తాండూర్ పర్బనీ డైలీ ఎక్స్ ప్రెస న  రాయ్ చూర్ వరకు, నిజామాబాద్ – కరీంనగర్ డైలీ ప్యాసింజర్ ను బోధన్ వరకు పొడిగించారు.          (DESK)

---------------

**IVF**

హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో అధునాతన సంతాన సాఫల్య కేంద్రాన్ని హోంమంత్రి మహమూద్ అలీ ఈరోజు ప్రారంభించారు. ఎలాంటి ఖర్చులేకుండా ఐవీఎఫ్ పద్ధతిలో సంతానం పొందే అవకాశం కల్పించినట్టు హోంమంత్రి చెప్పారు. 5 కోట్ల రూపాయలతో అత్యాధునిక ఐవీఎఫ్ చికిత్సలను అందుబాటులోకి తెచ్చామని, ప్రైవేటు ఆసుపత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే ఈ ప్రక్రియను గాంధీ ఆసుపత్రిలో ఉచితంగా అందిస్తారని మహమూద్ అలీ తెలిపారు. ఆసుపత్రి

సూపరింటెండెంట్ రాజారావు మాట్లాడుతూ... ఐవీఎఫ్ ప్రక్రియలో ప్రయోగశాల లోనే పిండాన్ని ఫలదీకరణం చేయించి అనంతరం మహిళ గర్భంలో ప్రవేశపెడతారని వివరించారు.
తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఐవీఎఫ్ కేంద్రాన్ని గాంధీ ఆసుపత్రిలో నెలకొల్పినట్టు రాష్ట్ర ఆరోగ్యమంత్రి హరీష్ రావు ఒక ట్వీట్ లో పేర్కొన్నారు. అధికమొత్తంలో ఖర్చయ్యే ఐవీఎఫ్ చికిత్సను ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నందుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. (DESK)

----------------

**CONGRESS**

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ కమిటీ ఈరోజు న్యూఢిల్లీలో సమావేశమైంది. ఎన్నికల్లోపోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాను ఆ పార్టీ ఈ నెల 15వ తేదీలోగా విడుదల చేసే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా ఎన్నికల్లో పోటీకి టికెట్లను ఆశిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సమావేశం జరుగుతున్న వార్ రూం వద్ద ఆందోళనకు దిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారికే టికెట్లను కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. టికెట్ల కేటాయింపుపై ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన కొందరు విద్యార్థులు ధర్నా నిర్వహించారు. మరోవైపు రాష్ట్ర బీజేపీ కూడా అభ్యర్థుల జాబితాకు తుదిరూపం ఇవ్వడంలో నిమగ్నమైంది. బీజేపీ తొలి జాబితా ఈ నెల 15, 16 తేదీల్లో వెలువడే అవకాశం ఉందని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. (DESK)

---------------

**CHANDRABABU**

తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటీషన్ లు రేపు సుప్రీంకోర్టు, హైకోర్టు, విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణకు రానున్నాయి. ఆయా పిటీషన్లపై వాదనలు వినడంతో పాటు సంబంధిత న్యాయమూర్తులు తీర్పు కూడా వెలువరించే అవకాశం ఉండడంతో రేపు చంద్రబాబు నాయుడు పై కేసుల విషయంలో అత్యంత కీలకమైన రోజుగా భావిస్తున్నారు. మూడు కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు నాయుడు పెట్టుకున్న పిటీషన్లపై హైకోర్టు రేపు తీర్పు వెలువరించే అవకాశం ఉంది. మరోవైపు నైపుణ్యాభివృద్ధి

కేసులో చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన ప్రత్యేక సెలవు పిటీషన్ పై సుప్రీంకోర్టు రేపు విచారణ జరుపుతుంది. అదే కేసులో చంద్రబాబు నాయుడు బెయిల్, కస్టడీ పిటీషన్లపై విజయవాడ ఏసీబీ న్యాయస్థానం తీర్పు వెలువరించే అవకాశం ఉంది. ఈ పిటీషన్లపై వాదనలు ఇప్పటికే ముగిసాయి. (DESK)

----------------

**JANAREDDY**

బంగారు తెలంగాణ రుణగ్రస్త తెలంగాణగా మారిందని మాజీ మంత్రి, సీఎల్.పీ మాజీ నాయకుడు కె.జానా రెడ్డి విమర్శించారు. నల్గొండ జిల్లా హాలియాలో మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 60 ఏళ్ళలో 75వేల కోట్ల రూపాయలు అప్పుగా తెస్తే, బీఆర్.ఎస్ ప్రభుత్వం కేవలం 9 ఏళ్ళలో 5 లక్షల 60 వేల కోట్ల రూపాయలను రుణం పొందిందని ఆయన ఆరోపించారు. ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు తన వారసులను తయారుచేస్తున్నట్టు జానా రెడ్డి చెప్పారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తాను పోటీచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్తును ప్రారంభించింది కాంగ్రెస్ పార్టీ యేనని భవిష్యత్తులో ఉచిత విద్యుత్తును కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. (PN)

---------------

**VENKAIAH**

దేశం వేగంగా పురోగమించాలంటే రాజకీయాల్లో యువత పాల్గొనాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సూచించారు. హైదరాబాద్ లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో జరిగిన సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కొత్త ఆలోచనలను పంచుకునేందుకు సిటిజన్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం ఉత్తమ వేదిక అని ఆయన అభిప్రాయపడ్డారు. ఆసియా క్రీడల్లో 100కు పైగా పతకాలను సాధించిన భారతీయ క్రీడాకారులను ఆయన అభినందించారు. (DESK)

---------------

**EXCISE**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుడడంతో రాష్ట్ర ఎక్సైజ్ శాఖ విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తోంది. గత 5 రోజుల్లో 14వేల లీటర్ల అక్రమ మద్యం నిల్వలను ఎక్సైజ్ శాఖ స్వాధీనం చేసుకుంది. ఈ

నెల 5వ తేదీన కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ లో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించిన అనంతరం ఇప్పటి వరకు ఎక్సైజ్ శాఖ 14వేల 227 లీటర్ల అక్రమ మద్యాన్ని, 1వేల 710 కిలోల బెల్లాన్ని, 94,8 లీటర్ల మద్యాన్ని, 170 కిలోల గంజాయిని, 21 వాహనాలను స్వాధీనం చేసుకుంది. ఆ శాఖ ఎన్ఫోర్స్మెంట్ విభాగం అక్రమ మద్యం, నిల్వలు, రవాణా కట్టడిపై దృష్టి సారించింది. ఇప్పటికే 29,663 మంది అనుమానాస్పద వ్యక్తులను ముందస్తుగా బ్రైండ్ ఓవర్ చేసింది. (DESK)

----------------

**KTR**

ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు వందేళ్ళ దీర్ఘ దృష్టితో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేశారని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి తారకరామా రావు ఈరోజు ట్వీట్ చేశారు. రోడ్డు వ్యవస్థ, మెట్రోరైలు, మౌలిక సదుపాయాలు, కొత్త పరిశ్రమల విధానం, హరిత హారం తదితర రంగాల్లో నగరం అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నగరంలో మరిన్ని అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతుందని ఆయన హామీ ఇచ్చారు. (TWITTER)

---------------

**ERRABELLI**

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిరంతర ఉచిత విద్యుత్తును అందజేస్తోందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని ఎల్లరాయుని తొర్రూర్ గ్రామంలో విద్యుత్త్ సబ్ స్టేషన్ ను మంత్రి ఈరోజు ప్రారంభించారు. (PN)

---------------

**RTC**

టీఎస్.ఆర్.టీ.సీ ఛైర్మన్ గా జనగామ ఎం.ఎల్.ఏ ముత్తి రెడ్డి యాదగిరి రెడ్డి ఈ రోజు బాధ్యతలను స్వీకరించారు. హైదరాబాద్ లోని బస్ భవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ఆవిర్భావం అనంతరం ఆర్.టీ.సీ కి మూడవ ఛైర్మన్ గా యాదగిరి రెడ్డి బాధ్యతలను చేపట్టారు. (PN)

---------------

**క్రికెట్**

చెన్నైలో భారత్ – ఆస్ట్రేలియ జట్ల మధ్య జరుగుతున్న వన్ డే క్రికెట్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా – భారత్ కు 200 పరుగుల విజయ లక్ష్యాన్ని నిర్ధేశించింది. టస్ గెలిచి బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 199 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో జడేజా – 3 వికెట్లు తీసుకోగా, కుల్దీప్, బుమ్రా రెండేసి వికెట్లు, అశ్విన్, హార్దిక్, సిరాజ్ ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు. (డెస్క్)

-----------

**RPO**

పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్ లో భాగంగా పాస్ పోర్టులకు దాఖలైన 4వేల 25 దరఖాస్తులను హైదరాబాద్ లోని ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయం పరిష్కరించింది. పాస్ పోర్టులను 2, 3 రోజుల్లో దరఖాస్తు దారులకు అందజేస్తామని హైదరాబాద్ ప్రాంతీయ పాస్ పోర్టు కార్యాలయ అధికారి దాసరి బాలయ్య చెప్పారు. దరఖాస్తు స్థితిని పాస్ పోర్టు సేవా పోర్టల్‌లో సరి చూసుకోవాలని ఆయన సూచించారు. (PN)

----------------

**JANAREDDY:** Former Minister and former CLP leader Kunduru Jana Reddy alleged that the Congress had borrowed 75,000 crore rupees in 60 years in the State and the BRS party had borrowed 5,60,000 crore rupees in nine years. He said that Golden Telangana has been converted into a debt-ridden Telangana. He was speaking to the media at Haliya in Nalgonda district. He said he was preparing his successors to sensitise people. He has made it clear that he will contest the upcoming parliamentary elections. "It was the Congress party that started free electricity and will continue to do so in the future as well. PTC 8

**RTC:** Janagama MLA Muthireddy Yadagiri Reddy has taken over as the chairman of TSRTC. He took charge at Bus Bhavan in Hyderabad. After the formation of Telangana, he became the third chairman of the RTC. RTC MD VC Sajjanar and others were present on the occasion. PN 4

**IVF:** Home Minister Mahmood Ali today inaugurated a state-of-the-art fertility centre at Gandhi Hospital in Hyderabad. The Home Minister said that the child could be obtained through IVF at no cost through this facility. Mahmood Ali said that state-of-the-art IVF treatments have been made available at a cost of 5 crore